teluguislam.net


# మహనీయ ముహమ్మద్

(సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రభోధించారు.

قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ:

## كُلُّ مُحْدَثَةٍ بِدْعَةٌ وَكُلُّ بِدْعَةٍ ضَلَالَةٌ وَكُلُّ ضَلَالَةٍ فِي النَّارِ

'(ధర్మంలో) ప్రతి కొత్త విషయం బిద్అతే,

ప్రతి బిద్ అత్ మార్గ భ్రష్టత.

ప్రతి మార్గ భ్రష్టతకు మార్గాంతరం నరకం.

(నసాయి)

# تعريف البدعه

# బిద్అత్ నిర్వచనం

**66**వ అంశం : బిద్అత్ అంటే ఏదైనా కొత్త వస్తువును సృష్టించటం లేక ఆవిష్కరించటం అని అసలు అర్థం

**67**వ అంశం : షరీయత్ పరిభాషలో బిద్అత్ అంటే – ధర్మంలో పుణ్యార్జన ఉద్దేశ్యంతో సున్నత్‌తో ఏ మాత్రం సంబంధం లేని వస్తువును కల్పించటం అని భావం.

**عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَمَّا بَعْدُ فَإِنَّ خَيْرَ الْحَدِيثِ كِتَابُ اللّٰهِ وَخَيْرُ الْهُدَى هُدَى مُحَمَّدٍ وَشَرُّ الْأُمُورِ مُحْدَثَاتُهَا وَكُلُّ بِدْعَةٍ ضَلَالَةٌ(رواه مسلم)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ జాబిర్ (ర.అ) తెలిపారు: " దైవస్తోత్రం తరువాత (గుర్తుంచుకోండి) అత్యుత్తమమైన విషయం దైవగ్రంథం, మరి ఆ తరువాత అత్యుత్తమమైన మార్గం – దైవప్రవక్త (సఅసం) మార్గం. కాగా; అత్యంత నికృష్టమైన పని ధర్మంలో కొంగ్రొత్త విషయాన్ని సృష్టించే పని. ప్రతి కొత్తపోకడ మార్గ విహీనతకు సోపానం"[1] – దీనిని సహీహ్ ముస్లిం ఉల్లేఖించారు.

**عَنِ الْعِرْبَاضِ بْنِ سَارِيَةَ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَإِيَّاكُمْ وَالْأُمُورَ الْمُحْدَثَاتِ فَإِنَّ كُلَّ بِدْعَةٍ ضَلَالَةٌ (رواه ابن ماجة) ( صحيح)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ ఇర్బాజ్ బిన్ సారియ(ర.అ) చెప్పారు. ధర్మంలో కొత్తపుంతలు తొక్కే విషయంలో జాగ్రత్త పడండి. ఎందుకంటే ప్రతి కొత్తపోకడ మార్గ విహీనతకు తార్కాణం"[2]–దీనిని ఇబ్నెమాజ–సహీహ్ అని ఉల్లేఖించారు.

---

1. సహీహ్ ముస్లిం–కితాబుల్ జమాఅతి: బాబున్ రఫ్వుస్సౌతి బిల్ ఖుతుబతి
2.సహీహ్ సుననె ఇబ్నెమాజ: లిల్ అల్ – బానీ (మొదటి భాగం 40)